


VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 89 | శనివారం 29 ఆగష్టు 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## డబ్బుతో గెలవాలని చూసేవారికి ఓటమి తప్పదు



2

- టీడీపీ శిక్షణా తరగతుల ట్రైనర్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని కార్యకర్తలే తిప్పికొట్టాలని పిలుపు
- రాష్ట్రంలో గత ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్న సీఎం
- పదవులు తీసుకుని పనిచేయని వారిని తప్పిస్తామని హెచ్చరిక

# రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ, సీతక్క



### రేవంత్ రెడ్డి పై కొండా సురేఖ కుమార్తె వ్యాఖ్యలతో తీవ్ర వివాదం

### కొండా సురేఖ పై వేటు వేస్తారంటూ జోరుగా ప్రచారం

### రాఖీ పండుగ సందర్భంగా రేవంత్ నివాసానికి వెళ్లిన కొండా సురేఖ

రక్షా బంధన్ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పండుగ వాతావ రణం నెలకొంది. మంత్రులు కొండా సురేఖ, సీతక్క కలి సి సీఎం నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టి శుభాకాం క్షలు తెలిపారు. ముఖ్యంగా, ఇటీవల పరకాల నియోజక వర్గం కేంద్రంగా చెలరేగిన తీవ్ర మిగతా2లో

## 90 లక్షల ఇళ్ల మైలురాయిని దాటిన కార్యక్రమం

- 33వ రోజూ విజయవంతంగా కొనసాగిన 'ఇంటింటికీ తెలుగుదేశం'
- ఇప్పటివరకు మొత్తం 90.55 లక్షల కుటుంబాలను సందర్శించిన శ్రేణులు
- ప్రభుత్వ పథకాల పై ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యల సేకరణ
- కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్న టీడీపీ

2




## నేపాల్‌లో జల ప్రళయం..

### 547కి చేరిన మృతుల సంఖ్య

- వందల మంది గల్లంతు, కొనసాగుతున్న గాలింపు చర్యలు
- భోటేకోషి నదిలో పెరుగుతున్న నీటిమట్టంతో సహాయక చర్యలకు ఆటంకం
- హిమానీనదం కూలడమే ఈ పెను విపత్తుకు కారణమని అనుమానం
- నేపాల్, చైనాతో పాటు పలు దేశాలు సహాయక చర్యల్లో భాగస్వామ్యం



2

## వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామా నడిపింది



2

- సింగరేణి కార్మికుల సంక్షేమం పై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందన్న కవిత
- అనారోగ్యంతో బాధపడుతున్న కార్మిక కుటుంబాలకు న్యాయం చేయడం లేదని మండిపాటు
- ప్రతి సింగరేణి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరిక

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు



- అర్హులైన పేదలకు నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇళ్లు
- జీహెచ్ఎంసీ పరిధిలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక
- మొదటి విడతలో 7,350 ఇళ్ల కేటాయింపు ప్రక్రియ
- 10 రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల జాబితా వెల్లడి
- విలువైన భూముల్లోనూ పేదల కోసం ఇళ్ల నిర్మాణం

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా ఇందిర మ్మ ఇళ్లను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో తొలి విడత లో భాగంగా 7,350 ఇళ్లను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తు న్నామని ఆయన తెలిపారు. మిగతా2లో

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్..



2

- బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్
- ఓవర్సీస్ విద్యానిధి కింద 350 మందికి అవకాశం
- బీసీ విద్యార్థులు 250 మంది, ఈబీసీలు 100 మంది
- సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు
- ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తుల స్వీకరణ
- డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరి



## ఆ ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల గైర్హాజరుపై మంత్రి దామోదర్ సీరియస్

జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల గైర్హాజరుపై తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు కారణమైన వారిపై విచారణకు మంత్రి ఆదేశించారు. 2

# యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు



### ఆ యాప్ పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

### ఆయిల్‌పామ్ మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలి

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో పనిముట్లు ఖరారు చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాంత్రీకరణ సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం వ్యవసాయ శాఖ పై మిగతా2లో

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ, సీతక్క

రక్షా బంధన్ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది. మంత్రులు కొండా సురేఖ, సీతక్క కలిసి సీఎం నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా, ఇటీవల పరకాల నియోజకవర్గం కేంద్రంగా చెలరేగిన తీవ్ర రాజకీయ వివాదం, కుమార్తె సుస్మిత వ్యాఖ్యల దుమారం తర్వాత మంత్రి కొండా సురేఖ నేరుగా ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదానికి ప్రధాన కారణం ములుగు, పరకాల ప్రాంతాల్లో ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న అధికారిక కార్యక్రమాలకు వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ హాజరుకాకపోవడమే. స్థానిక పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డితో సురే ఖ వర్గానికి తీవ్ర విభేదాలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో రేవూరిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం కోర దంతో, ఆయనకే మళ్లీ టికెట్ అనే సంకేతాలు వెళ్లా యి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కొండా సురేఖ కుమార్తె సుస్మిత గీసుకొండలో ప్రత్యేక సభ పెట్టి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరిలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడంతో పాటు రాబోయే ఎన్నిక ల్లో తాను పరకాల నుంచే పోటీ చేస్తానని ప్రకటిం చారు. సీఎంపై నేరుగా జరిగిన ఈ విమర్శలను కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించి పీసీసీ క్రమశిక్షణ కమిటీ ద్వారా కొండా సురేఖకు నోటీసు లు జారీ చేసింది. అయితే తన కుమార్తె చేసిన కామెంట్లకు తాను బాధ్యురాలిని కానని సురేఖ వివరణ ఇచ్చినప్పటికీ, ఆమెపై కేబినెట్ నుంచి వేటు పడే అవకాశం ఉందనే ఊహాగానాలు జోరుగా సాగాయి. ఇలాంటి తీవ్ర ఉత్కంఠ వాతావరణంలో, రాఖీ పండుగ సందర్భంగా కొండా సురేఖ నేరుగా సీఎం నివాసానికి వచ్చి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టడం ద్వారా వివాదాలకు స్వస్తి చెప్పి రాజీ మార్గాన్ని ఎంచుకున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# డబ్బుతో గెలవాలని చూసేవారికి ఓటమి తప్పదు

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ శిక్షణా తరగతుల ట్రైనర్స్‌తో సమావేశమై వారికి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. అనంతరం యూనిట్ ఇంఛార్జ్‌లతో 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలు వస్తున్నాయని, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా పార్టీ ముందుకు సాగుతోందంటే కార్యకర్తల బలమే కారణమని చంద్రబాబు ప్రశంసించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయదుందుభి మోగించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు కూటమి నేతలు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, కూటమి అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ప్రజలతో సత్సంబంధాలు ఉన్నవారే ఎన్నికల్లో గెలుస్తారని, డబ్బుతో గెలవాలని చూసేవారికి ఓటమి తప్పదని హితవు పలికారు. పార్టీకి శిక్షణ ఇవ్వడం అనేది అత్యంత కీలకమైన కార్యక్రమమని ముఖ్యమంత్రి తెలిపారు. పార్టీ విలువలు, సిద్ధాంతాలను నూతన నాయకత్వానికి అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి అనుభవం, పార్టీ భావజాలం పై పూర్తి అవగాహన ఉన్నవారితోనే శిక్షణ ఇప్పిస్తున్నామని, దీనివల్ల సిద్ధాంతాలు క్షేత్రస్థాయిలోకి వెళుతున్నాయని వివరించారు. నేతలు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు సమకాలీన అంశాలపై అధ్యయనం చేస్తూ, ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు. సొంతంగా పత్రిక, ఛానల్ పెట్టుకుని దుష్ప్రచారాలు చేస్తున్న 'గొడ్డలి పార్టీ' విధానాలను కార్యకర్తలే తిప్పికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. మీడియాను అడ్డం పెట్టుకుని చేస్తున్న అసత్య ప్రచారాలను వాస్తవాలతో ప్రజలకు వివరించాలని కోరారు. గొడ్డలి పార్టీగా తాను అభివర్ణించిన పార్టీ అధ్యక్షుడి వల్లే రాష్ట్రంలో అధికారులు, పారిశ్రామికవేత్తలు జైళ్లకు వెళ్లారని, దేశ రాజకీయ చరిత్రలోనే ఒక నాయకుడి వల్ల ఇలా జరగడం ఇదే ప్రథమమని తీవ్రంగా విమర్శించారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని పారిశ్రామికవేత్తలను బెదిరించి, సొంత కంపెనీలలో పెట్టుబడులు పెట్టించారని ఆరోపించారు. నేరాలు చేయించి, వాటిని అలవాటుగా మార్చి, ఆ నేరాలే మెడకు చుట్టుకుంటాయనే సమయంలో వారిని అంతం చేయడమే ఆ పార్టీ విధానమని, ఇలాంటి వారి వ్యక్తిత్వాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని సూచించారు. గత ప్రభుత్వం మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలతో ప్రజలను మోసం చేసిందని, 2019-24 మధ్య కాలంలో ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపిందని గుర్తు చేశారు. కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ టీడీపీ అని, పదవులు తీసుకుని పనిచేయని వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# 90 లక్షల ఇళ్ల మైలురాయిని దాటిన కార్యక్రమం

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం మరో కీలక మైలురాయిని అధిగమించింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఇప్పటివరకు 90 లక్షలకు పైగా కుటుంబాలను సందర్శించి, ప్రభుత్వ పనితీరుపై ఫీడ్‌బ్యాక్ సేకరించాయి. శుక్రవారంతో ఈ కార్యక్రమం 33వ రోజుకు చేరుకుంది. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని టీడీపీ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం ఒక్కరోజే పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి రాష్ట్రవ్యాప్తంగా 2,07,428 ఇళ్లను సందర్శించారు. దీంతో కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సందర్శించిన మొత్తం ఇళ్ల సంఖ్య 90.55 లక్షలకు చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ శ్రేణులు ప్రతి గడపకూ వెళ్లి, ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుస్తున్నాయి. రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. అదే సమయంలో, ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను నేరుగా నమోదు చేసుకుంటున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో ఈ కార్యక్రమం మరింత ఉత్సాహంగా కొనసాగుతోందని టీడీపీ నేతలు చెబుతున్నారు. పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములవుతున్నట్లు వారు పేర్కొన్నారు.

# యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో పనిముట్లు ఖరారు చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాంత్రీకరణ సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం వ్యవసాయశాఖపై మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఎంప్యానెల్ సంస్థల జాబితాను హాకా అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు.

**ఆ యాప్‌పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి..**

యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి స్పష్టం చేశారు. ఫెర్టిలైజర్ యాప్ సమస్యలను.. అదే రోజే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్‌పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులకూ సబ్సిడీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్నదాతలు యూరియాను అధికంగా వాడే పరిస్థితి మారాలని అన్నారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో వేగం పెంచాలని ఆదేశించారు. రైతులకు 2 నుంచి 3 రోజుల్లోనే ఆయిల్‌పామ్ మొక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు.

**ఆయిల్‌పామ్ మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలి..**

డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాలకు మొక్కల సరఫరాలో ప్రాధాన్యం కల్పించాలని మంత్రి అన్నారు. లక్ష్యానికి రెండింతల ఆయిల్‌పామ్ మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటును వేగవంతం చేయాలని ఆదేశించారు. 2600 రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. 2 నుంచి 3 నెలల్లో రైతు వేదికలపై సోలార్ పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో తొలి విడతలో భాగంగా 7,350 ఇళ్లను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కులం, మతం, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ఇళ్ల పంపిణీ చేపడుతున్నామని వెల్లడించారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని వివరించారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా వందల కోట్ల రూపాయల విలువైన భూముల్లో సైతం గృహాలను నిర్మించి అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. రాబోయే పది రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల జాబితాను కూడా ప్రకటించే అవకాశం ఉందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలను సేకరించి, టెండర్ల ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు.

## అంబటి రాంబాబుకు అస్వస్థత.. స్టెంట్ వేసిన వైద్యులు



వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను హుటాహుటిన హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్యులు ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, స్టెంట్ అమర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం అంబటి రాంబాబు అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం వెంటనే హైదరాబాద్‌కు తరలించారు. అక్కడి అపోలో ఆసుపత్రిలో చేరిన వెంటనే వైద్య బృందం ఆయనకు పలు వైద్య పరీక్షలు నిర్వహించింది. యాంజియోగ్రామ్ చేసి, ఆయనకు స్టెంట్ వేయాలని నిర్ణయించారు. ఆ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం అంబటి రాంబాబు వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో ఉన్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రమాదం ఏమీ లేదని డాక్టర్లు వెల్లడించారు. ఈ వార్త తెలియగానే వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## ఆ ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల గైర్హాజరు పై మంత్రి దామోదర్ సీరియస్

జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల గైర్హాజరుపై తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు కారణమైన వారిపై విచారణకు మంత్రి ఆదేశించారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. ఈ మేరకు జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల కొరత, డ్యూటీ డాక్టర్ గైర్హాజరు, ప్రైవేట్ డాక్టర్‌తో చికిత్సపై మీడియాలో వచ్చిన కథనాలపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్ చొంగ్తుతో మంత్రి దామోదర్ మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ హుకుం జారీ చేశారు.

## వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామా నడిపింది

కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియను ఒక పెద్ద మొక్కుబడి డ్రామాగా మార్చేసి, అనారోగ్యంతో ఉన్న కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రామా నడిపిందని కవిత ఆరోపించారు. దాదాపు 120 మంది కార్మికులను మెడికల్ బోర్డు ముందుకు రప్పించి, అందులో కేవలం 12 మందిని మాత్రమే 'అన్‌ఫిట్' అని తేల్చడం కాంగ్రెస్ ప్రభుత్వ దారుణమైన వైఖరికి, అన్యాయానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. అనారోగ్యంతో సతమతమవుతున్న కార్మిక కుటుంబాలకు ఊరటనిచ్చే ఉద్దేశం గానీ, వారికి భరోసానిచ్చే చిత్తశుద్ధి గానీ ఈ ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని అన్నారు. మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ అర్హులైన కార్మికుడిని తక్షణమే అన్‌ఫిట్‌గా గుర్తించాలని, వారి వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని స్పష్టం చేశారు. కంటితుడుపు చర్యలతో కార్మికుల చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తే రాబోయే రోజుల్లో సింగరేణి బొగ్గు గని క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బాధితులైన ప్రతి సింగరేణి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు..

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి' పథకం కింద దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ విడతలో 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుంది. మొత్తం 350 మందిలో 250 మంది బీసీ విద్యార్థులు ఉంటారు. మరో 100 మంది ఈబీసీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి.విదేశీ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద, మధ్యతరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది. విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అర్హత ఉన్న విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## నేపాల్‌లో జల ప్రళయం.. 547కి చేరిన మృతుల సంఖ్య

నేపాల్-టిబెట్ సరిహద్దులోని హిమాలయ ప్రాంతంలో సంభవించిన ఆకస్మిక వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో నేపాల్‌లో మరణించిన వారి సంఖ్య 547కి పెరిగినట్లు అధికారులు ధృవీకరించారు. వందలాది మంది ఇప్పటికీ గల్లంతయ్యారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. భోటేకోషి నదిలో నీటిమట్టం ప్రమాదకర స్థాయిలో పెరుగుతుండటంతో మళ్లీ వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ఈ కారణంగా సహాయక బృందాలు అత్యంత జాగ్రత్తగా ముందుకు సాగుతున్నాయి. రసువా జిల్లాలో వరదల నుంచి ప్రాణాలతో బయటపడిన కస్టమ్స్ ఏజెంట్ రాజు బుధతోకి మాట్లాడుతూ, "భూమి ఒక్కసారిగా కంపించినట్లు అనిపించింది. కళ్ళు తెరిచేలోపే వరద నీరు ఉవ్వెత్తున ఎగిసిపడి ఇళ్లను తుడిచిపెట్టేసింది. ఈ ప్రమాదం నుంచి బయటపడటం నాకు పునర్జన్మ లాంటిది" అని ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఈ విపత్తు ప్రభావం చైనా వైపున ఉన్న టిబెట్‌పైనా తీవ్రంగా పడింది. నేపాల్ సరిహద్దులోని పోర్టు వద్ద సంభవించిన వరదల్లో ఐదుగురు మరణించగా, 260 మంది విదేశీయులతో సహా 558 మంది గల్లంతయ్యారని చైనా అధికారులు ప్రకటించారు. ఈ ఘటనపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కమ్యూనిస్ట్ పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించి సహాయక చర్యలపై సమీక్షించారు. నేపాల్‌లోని ఎత్తైన హిమానీనదం (గ్లేసియర్) ఒకటి కూలిపోవడం వల్లే ఈ విపత్తు సంభవించి ఉండవచ్చని చైనా ప్రాథమికంగా అంచనా వేస్తోంది. ఖాట్మండులోని శాస్త్రవేత్తలు కూడా ఇదే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. హిమానీనదం కూలిపోవడం, మంచు-రాళ్ల చరియలు విరిగి పడటంతో లెండే నదికి తాత్కాలికంగా ఆనకట్టలా అడ్డుపడిందని, అది ఒక్కసారిగా తెగిపోవడంతో, అక్కడ్నుంచి భోటేకోషి నదిలోకి ఈ స్థాయిలో వరద ప్రవాహం దూసుకొచ్చిందని భావిస్తున్నారు. ఈ పెను విషాదం పై అంతర్జాతీయ సమాజం స్పందిస్తోంది. నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, ఆయన కేబినెట్ మంత్రులు తమ ఒక నెల జీతాన్ని విపత్తు సహాయ నిధికి విరాళంగా ప్రకటించారు. ఖాట్మండులోని మహాకాళ్ శని భగవాన్ ఆలయంలో బాధితుల ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వరదల్లో చిక్కుకున్న భారత పర్యాటకులను భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవ కలిసి ధైర్యం చెప్పారు. యునైటెడ్ కింగ్‌డమ్ 5 మిలియన్ పౌండ్ల ఆర్థిక సహాయంతో పాటు, అత్యవసర సహాయక బృందాలను పంపడానికి ముందుకొచ్చింది. గల్లంతైన వారిలో సుమారు 33 మంది బ్రిటిష్ పౌరులు ఉన్నట్లు సమాచారం. సరిహద్దుల్లో అంతర్జాతీయ సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# సంపాదకీయం

## శక్తిని సృష్టించాం.. నియంత్రించగలమా?



అమెరికాలోని న్యూ మెక్సికో ఎడారిలో 1945 జూలై 16. 'ట్రినిటీ' పేరిట తొలి అణు పరీక్ష జరిగింది. ప్రకృతిలో దాగి ఉన్న అపారమైన శక్తిని మనిషి అర్థం చేసుకోవడమే కాకుండా దాన్ని తన చేతుల్లోకి తీసుకోగలడని నిరూపితమైన క్షణమది. అణుశక్తి మానవ నాగరికత అభివృద్ధికి కొత్త అవకాశాలను తెరిచింది. అదే సమయంలో ప్రమాదకరమైన అణ్వాయుధ పోటీకి నాంది పలికింది. 1945 తర్వాత ప్రపంచవ్యాప్తంగా వేలాది అణు పరీక్షలు జరిగాయి. వాటి ప్రభావం పరీక్షా కేంద్రాలకే పరిమితం కాలేదు. రేడియేషన్, పర్యావరణ కాలుష్యం, మానవ ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలు... మనిషి సృష్టించిన మహాశక్తి మరో ముఖాన్ని చూపించాయి.1991 ఆగస్టు 29న కజకిస్థాన్‌లోని సెమిపలాటిన్స్క్ అణు పరీక్షా కేంద్రాన్ని మూసివేశారు. 1949 నుంచి 1989 మధ్య అక్కడ 456 అణు పరీక్షలు జరిగాయి. వాటి ప్రభావంతో స్థానిక ప్రజలు, భూభాగం, పర్యావరణం తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ కేంద్రం మూసివేతను పురస్కరించుకుని 2009లో ఐక్యరాజ్యసమితి ఆగస్టు 29ని 'అంతర్జాతీయ అణు పరీక్షల వ్యతిరేక దినోత్సవం'గా ప్రకటించింది. ఇది కేవలం గతాన్ని గుర్తుచేసుకునే రోజు కాదు. అణుశక్తి మానవత, దానవతను గుర్తుచేసుకోవడంతో పాటు.. అణు పరీక్షలు నిలిపివేసి, అణ్వాయుధ రహిత ప్రపంచం దిశగా అడుగులు వేయాల్సిన ఆవశ్యకతను గుర్తుచేసే రోజు. ఎందుకంటే శక్తిని సృష్టించడం ఒక విజయమైతే.. దాన్ని నియంత్రించగలగడం అంతకుమించిన విజయం.ప్రతి గొప్ప వైజ్ఞానిక ఆవిష్కరణ మనిషి సామర్థ్యాన్ని పెంచింది. అగ్నిని అదుపులోకి తెచ్చాం. చక్రాన్ని కనిపెట్టాం. ఆవిరి శక్తిని ఉపయోగించుకున్నాం. విద్యుత్తును వినియోగించుకున్నాం. అణుశక్తిని విప్పాం. ఇప్పుడు కృత్రిమ మేధస్సును సృష్టిస్తున్నాం. సాంకేతిక శక్తి పెరిగే కొద్దీ దాని ప్రభావం కూడా పెరుగుతోంది. వేల కిలోమీటర్ల దూరం నుంచే లక్ష్యాలను ఛేదించగలిగే క్షిపణులు, డ్రోన్లు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. సైబర్ దాడులు భౌతిక సరిహద్దులను దాటి కీలక వ్యవస్థలను ప్రభావితం చేయగలవు. మరి అంతటి మహాశక్తి మన చేతుల్లో ఉన్నప్పుడు నిర్ణయం తీసుకునే మనిషి ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నాడన్నదే అసలు ప్రశ్న. మరింత స్పష్టంగా చూస్తే సాంకేతికంగా ఎదిగిన ప్రతి నాగరికత.. చివరకు తానే సృష్టించిన శక్తితో ప్రమాదంలో పడుతుందా?మనిషి ఆవిష్కరణ వేగం పెరుగుతున్న కొద్దీ దానికి తగిన చట్టాలు, నైతిక ప్రమాణాలు, భద్రతా వ్యవస్థలు, అంతర్జాతీయ నియమాలు కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందాలి. లేకపోతే సాంకేతికత మనిషి చేతిలో సాధనంగా కాకుండా.. మనిషి నియంత్రించాల్సిన శక్తిగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటిదాకా మనం నాగరికత అభివృద్ధిని ప్రధానంగా శక్తితో కొలిచాం. ఇక మరో ప్రమాణాన్ని కూడా చేర్చాల్సిన సమయం వచ్చింది. మన చేతుల్లోకి వచ్చిన శక్తిని ఎంత బాధ్యతగా నియంత్రించగలుగుతున్నాం? బహుశా అదే నిజమైన నాగరికతకు కొలమానం కావచ్చు.సెమిపలాటిన్స్క్ పరీక్షా కేంద్రం మూసివేయడం, అణు పరీక్షలపై అంతర్జాతీయ వ్యతిరేకత పెరగడం, సమగ్ర అణు పరీక్షల నిషేధ ఒప్పందం (సీటీబీటీ) వంటి ప్రయత్నాలు.. మనిషి తాను సృష్టించిన ప్రమాదానికి పరిమితులు విధించేందుకు ప్రయత్నించాడని చూపిస్తున్నాయి. సీటీబీటీ ఇంకా పూర్తిస్థాయిలో అమల్లోకి రాకపోయినా అణు పరీక్షలపై అంతర్జాతీయ ప్రమాణాన్ని బలోపేతం చేయడంలో అది కీలక పాత్ర పోషించింది. శక్తిని సృష్టించిన నాగరికత దానికి పరిమితులు విధించగలదనే నమ్మకం. అదే మన ఆశ. ఆగస్టు 29 కేవలం అణు పరీక్షల చరిత్రను గుర్తుచేసే రోజు కాదు. మనిషి ప్రకృతిలోని అపారమైన శక్తిని తన చేతుల్లోకి తీసుకున్న క్షణం నుంచీ ప్రతి కొత్త సాంకేతిక విప్లవం ఒకే ప్రశ్నను మరింత తీవ్రంగా మన ముందుకు తెస్తోంది: మనం సృష్టించిన శక్తి మన భవిష్యత్తును నిర్ణయిస్తుందా లేక ఆ శక్తి భవిష్యత్తును మనమే నిర్ణయించగలమా?పశ్చిమాసియాలో ఇటీవలి సంఘర్షణల చరిత్ర ఒక పాఠం చెబుతోంది. సాంకేతికంగా అనుసంధానమైన ప్రపంచంలో ఒక ప్రాంతీయ సంక్షోభం కూడా ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపగలదనేదే ఆ పాఠం. అణుయుగం మరో పాఠం చెబుతోంది.. శక్తి పెరిగిన కొద్దీ మానవ తప్పిదానికి చెల్లించే మూల్యం కూడా పెరుగుతుంది. అధునాతన కృత్రిమ మేధస్సు మానవాళి భవిష్యత్తు గురించి హెచ్చరిస్తోంది -- మనిషి సృష్టించే శక్తి మరింత వేగంగా పెరగవచ్చు. అందుకే రాబోయే తరాలకు మనం ఇవ్వాల్సిన గొప్ప సాంకేతిక వారసత్వం మరింత శక్తిమంతమైన యంత్రాలు మాత్రమే కాదు. శక్తిని నియంత్రించే తెలివి, బాధ్యత, నైతికత. ప్రతి అభివృద్ధి చెందిన నాగరికత ఎదుర్కొనే ఒక పరీక్ష కావచ్చు. ఆ పరీక్షలో అసలు ప్రశ్న 'మనిషి ఎంత శక్తివంతుడయ్యాడు?' కాదు. 'తన చేతుల్లోకి వచ్చిన శక్తిని తానే ఎంత బాధ్యతగా నియంత్రించగలిగాడు?' ఆ ప్రశ్నకు మనం ఇచ్చే సమాధానమే.. మానవ నాగరికతకు తదుపరి అధ్యాయం ఉంటుందా.. లేక విశ్వంలోని మరో నిశ్శబ్ద నాగరికతగా మిగిలిపోతుందా అన్నదాన్ని నిర్ణయించవచ్చు.

# కొత్తపల్లి మండలంలో కృష్ణా జలాల వరదనీరు వృధా





**-శివపురం ఎత్తిపోతల పథకం పైప్ లైన్ లీకేజీ కావడంతో భారీ స్థాయిలో ఎగిసిపడ్డ నీరు**

**-ఎయిర్ వాల్ పేలిపోయి సింగరాజు పల్లె పంట పొలాలలో కృష్ణ వరద నీరు**

**-తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలి అంటూ రైతుల డిమాండ్**

కొత్తపల్లి ఆగస్టు 28 వార్త సాక్ష్యం

కొత్తపల్లి మండల పరదిలోని శివపురం ఎత్తిపోతల పథకం పైప్ లైన్ ఎయిర్ వాల్ పేలిపోయి శుక్రవారం సింగరాజు పల్లి గ్రామం వద్ద కృష్ణా పరివాహక వరద నీళ్లన్నీ వృధాగా పోతున్నాయి. గతంలో గుమ్మడాపురం వద్ద జాతీయ రహదారి నిర్మాణ పనులలో పైప్ లైన్ దెబ్బతింటే రైతులు ఆందోళన చేశారు. ఇప్పుడు మళ్లీ ఎయిర్ వాల్ పేలిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఎయిర్ వాల్వ్ మరమ్మత్తులు చేపట్టేందుకు ఇరిగేషన్ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# శ్రీశైలం పుణ్యక్షేత్రంలో సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు










శ్రీశైలం ఆగస్టు 28 వార్త సాక్ష్యం

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధనలో గణనాట్య ఆర్గనైజేషన్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు శుక్రవారం ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద రోజు సాయంకాలం నుండి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో గణపతిప్రార్థన, శివోహం, శివతాండవం, భో...శంభో, లింగాష్టకం,, శివపంచాక్షరి తదితర గీతాలకు, అష్టకాలకు మాధురి, రాజేశ్వరి, జాహ్నవి, ప్రియాంక, మోక్షిత, మానస, కావ్య, తేజశ్వని,నందన, భాగ్యశ్రీ నృత్యప్రదర్శన చేశారు.కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించరు ఆలయ అధికారులు తెలియజేశారు.

# బషీర్బాగ్ ఉద్యమ స్ఫూర్తితో ప్రజలు మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలి:సిపిఎం



ఆత్మకూరు ఆగస్టు 28 వార్త సాక్ష్యం

నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రపంచ బ్యాంకు కోరల్లో చిక్కుకోకుండా కాపాడిన మహత్తరమైన ఉద్యమం బషీర్బాగ్ ఉద్యమం అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్,పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి పి. సుధాకర్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని గౌడ్ సెంటర్ లో బషీర్బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామి గార్ల 26 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు కరెంటు చార్జీల పెంపుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం చంద్రబాబు కర్కశ త్వానికి నిజరూపం అన్నారు. ఈ ఉద్యమం వంద రోజులపాటు సాగిందన్నారు ఈ ఉద్యమంలో ముగ్గురు చనిపోగా 25 మంది సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు గాయాల పాలయ్యా రన్నారు. సంస్కరణల పేరుతో సామాన్యుడిని సమిధలు చేస్తూ కార్పొరేట్ లాభాల కోసం జనం జేబులు చిల్లులు పెడుతూ ప్రజాభి ప్రాయాన్ని పక్కనపెట్టి దర్జాగా ధరలు పెంచు తున్న దురహంకార పాల కుల పీచమనిచిన రోజు అని అన్నారు. ప్రజా పోరా టాలే చిక్కులు తీర్చే దారి అని చాటిన రోజు అని ఈరోజు స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మరో మారు ప్రజలపై వేస్తున్న విద్యుత్ బాలలకు వ్యతిరేకంగా ప్రజలు బషీర్బాగ్ పోరాట స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం పార్టీగా వారు కోరారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు డాల్ వెంకటేశ్వర్లు అమరవీరుల పాటలు పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, షేక్ ఇస్మాయిల్, సద్దాం హుస్సేన్, ఎన్ వీరన్న, చందా వారి వెంకటే శ్వర్లు, ఎస్ఎఫ్ఐ నాయకులు దినేష్, సాయి, ఇస్మాయిల్, పార్టీ నాయకు లు ఏ కిరణ్ పాల శివుడు, నబి సామేలు, పెద్ద అంబయ్య, ప్రతాప్ మల్లయ్య వెంకటే శ్వర్లు సుబ్బయ్య భాస్కర్ చిన్న మద్దిలేటి చంద్ర రైట్ భాష భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 4న తితిదే ఆధ్వర్యంలో గోకులాష్టమి వేడుకలు





జూపాడుబంగ్లా ఆగస్టు 28 వార్త సాక్ష్యం

గోకులాష్టమిని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4న జూపాడు బంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానశీ హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. ముందుగా బ్యానర్ ను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. గోవు యొక్క విశిష్టత, గో సంరక్షణ ఆవశ్యకత తెలుపుటకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అర్చకులు సునీలాచార్యులు, స్థానిక ఆలయాల నిర్వాహకులు పోచ లోకేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు మండ్ల రాము, భజనమండలి సభ్యులు నారాయణరెడ్డి, జనార్దన్ రెడ్డి, దివాకరరెడ్డి వెంకటస్వామి, పాపయ్యా చారి, మధు, శివ, మద్దిలేటి, చెన్నప్ప, పుల్లయ్య, ప్రవీణ్, ఆంజనేయులు, మధు కుమారి, తదితరులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# అమరావతి ఛాంపియన్షిప్ క్రీడా పోటీలు ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్ లో నమోదవ్వడం రాష్ట్రానికి గర్వకారణం

**-ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా**

**ఆత్మకూరు ఆగస్టు 28 వార్త సాక్ష్యం**

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి నగరంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన అమరావతి ఛాంపియన్షిప్ పోటీలు రికార్డుస్థాయిలో నిర్వహించడం జరిగిందని ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా తెలిపారు శుక్రవారం పట్టణంలోని స్పోర్ట్స్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో మొత్తం అన్ని జిల్లాల క్రీడాకారులు 2 లక్షల మంది క్రీడాకారులు పాల్గొని. భారీ సంఖ్యలో క్రీడాకారులు తమ సత్తాను చాటుకున్నారని అన్నారు ఈ క్రీడా పోటీలు ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదవడం గర్వకారణం అన్నారు. ఇది శాప్ చరిత్రలోనే ఒక ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు. తిరుపతిలో 29 క్రీడ ప్రాంగణాల్లో 1200 మ్యాచ్లు ఆగస్టు 24 నుండి ఆగస్టు 28 వరకు పూర్తి చేయడం జరిగింది అన్నారు. అండర్ 17 మరియు అండర్ 23 కేటగిరిలో 12 రకాల క్రీడల్లో (వాలీబాల్,కబడ్డీ, ఖోఖో,హాకీ, బ్యాడ్మింటన్,యోగా, ఆర్చరీ,బాస్కెట్ బాల్, చేస్,వెయిట్ లిఫ్టింగ్ బాక్సింగ్) ఆంధ్రప్రదేశ్ క్రీడా శాఖ నిర్వహించినట్లు తెలిపారు. అమరావతి ఛాంపియన్షిప్ ద్వారా రాష్ట్రంలో క్రీడా వాతావరణం మరింత బలోపేతమైందని ఆంధ్రప్రదేశ్ ను క్రీడాంధ్రప్రదేశ్ తీర్చేదిద్దే లక్ష్యంతో శాప్ చైర్మన్ రవినాయుడు పనిచేస్తున్నారని,ఆయన తపన రాష్ట్రం లో యువత చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని ఉద్యోగ అవకాశాల్లో ముందుండాలని కోరుకుంటారని అభినందించారు. ఆత్మకూరు నుంచి రాష్ట్రస్థాయిలో పాల్గొని బాక్సింగ్ సెక్షన్లో రెండు సిల్వర్ మెడల్స్ సాధించడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆత్మకూరు పట్టణంలో కూడా శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర్ రెడ్డి క్రీడాకారులను సహకరిస్తున్నారని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో క్రీడల్లో మరింత ముందుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తైక్వాండ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాయబ్.సయ్యద్ అసదుల్లా జూని యర్ కళాశాల లెక్చరర్ అబ్దుల్ జబ్బర్ , కె వి కే స్టేడి యం కోచెస్ మహబూబ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ పాఠశాల పిల్లలకు గుర్తింపు కార్డుల పంపిణీ



**-కొట్టాల చెరువు మండల పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వై. వెంకటేశ్వర్లు**

**ఆత్మకూరు ఆగస్టు 28 వార్త సాక్ష్యం**

మండల పరిధిలోని కొట్టాల చెరువు గ్రామంలో మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో 137 మంది విద్యార్థులకు శుక్రవారం ఐడెంటిటీ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వెంకటేశ్వర్లు, తెలియజేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కార్పొరేటు తరహాలో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తూ మంచి పౌష్టికమైన ఆహారం మధ్యాహ్న భోజనం పథకంలో అమలు చేస్తూ దాదాపు 6 వేల రూపాయల విలువ చేసే ఐడి కార్డులను ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తన సొంత నిధులతో విద్యార్థులకు ఖర్చు చేశారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.ఒకప్పుడు 20 మంది విద్యార్థులతో ఉన్న పాఠశాల నేడు 138 మంది విద్యార్థులతో మోడల్ ప్రైమరీ పాఠశాలగా మండలంలో గుర్తింపు పొందింది.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, సరైన పోషకాహారం, మంచి దుస్తులు,మంచి అభ్యసన వాతావరణం కల్పించి నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించ గలమని పేర్కొన్నారు..మా పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఏమాత్రం తక్కువ కాదని అన్ని రంగాల్లో రాణిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది శ్రీనివాసులు, నరేష్,కరీం పాషా పాల్గొన్నారు..



# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు పక్క గృహాలు నిర్మించాలి

**-ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా లకు వినతి పత్రం**
**-పాములపాడు ప్రెస్ క్లబ్ నాయకుల విజ్ఞప్తి**

**పాములపాడు ఆగస్టు 28 వార్త సాక్ష్యం**

పాములపాడులోని, తహసిల్దార్ కార్యాలయం దగ్గర ప్రత్యేక గ్రీవెన్స్ కు హాజరైన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ లకు జర్నలిస్టులకు ప్రభుత్వం అనువైన చోట ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని, శుక్రవారం పాములపాడు ప్రెస్ క్లబ్ యూనియన్ నాయకులు జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పాములపాడు ప్రెస్ క్లబ్ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల కోసం నిత్యం విధి నిర్వహణలో ఉంటూ ప్రజా శ్రేయస్సుకోసం పాటుపడుతున్న పాత్రికేయ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. గతంలో మాదిరిగా రైల్వే పాసులు మంజూరు చేయాలని కోరరు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డిఓ లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి, త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ప్రతినిధులు ఎస్.షర్ఫుద్దీన్ అలి, జి.గోవిందు, భావన వినోద్ కుమార్, కే.అంకన్న, వెంకట శివుడు, దక్కా శ్రీకాంత్, షేక్.రఫీ, శివారెడ్డి, బి.స్వాములు, జి.ప్రవీణ్ కుమార్, కే.మోషే, ఆర్. మురళీ మోహన్, ఎం.శ్రీనివాసరావు, నాగ స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు





# విద్యుత్ శాఖలో ప్రాణాలు అర్పించిన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి త్యాగమూర్తులకు విప్లవ జోహార్లు

**ఆత్మకూరు ఆగస్టు 28 వార్త సాక్ష్యం**

మండల పరిధిలోని కొత్త రామపురం గ్రామంలో విద్యుత్ ఉద్యమంలో అమరులైన రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామి గార్లకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పి సుధాకర్ పూలమాలలు వేసి శుక్రవారం ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు చార్జీలు తగ్గించాలని 2000 సంవత్సరంలో ఆగస్టు 28వ తారీఖున ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులో, సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా కరెంటు చార్జీలు తగ్గించాలని, ఉచిత కరెంటు ఇవ్వాలని, కామ్రేడ్ బి వి రాఘవులు తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షకు, మద్దతుగా మన ఆత్మకూరు ప్రాంతంలో నుంచి కూడా లారీలతో జనం వెళ్లడం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయ వంతం చేసే దానికి వెళ్లడం జరిగింది. ఆ ఉద్యమంలో ఆనాట తెలుగుదేశం పార్టీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీసులతో లాటి చార్జి, భాష్పా వా యువు ప్రయో గించి, ఎలా ంటి హెచ్చరి కలు చేయ కుండా విచక్షణా రహిత ంగా ఆందోళన కారులపై షూటింగ్ ఆర్డర్ వేయగా పోలీసులు కాల్పుల దాడుల్లో కామ్రేడ్ బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ అక్కడికక్కడే బలి అయినారు. మరో 25 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. తరువాత తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ను ప్రజలు గద్ద దింపడం జరిగింది. తర్వాత వచ్చిన ప్రభుత్వం కరెంటు, రైతాంగానికి 9 గంటలు కరెంటు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ను వ్యతిరేకించి, పోరాటాల ద్వారానే సాధించు కోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకురాలు పుస్తెల నాగమ్మ పుస్తెల. మల్లికార్జున, షాబోలు సుధాకర్, ప్రతాప్ కుమార్, బాల శాంతమ్మ, పి చెన్నమ్మ, షాబోలు రవణమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నేత్రదానం చేసి ప్రాణదాతలు కండి



**కొత్తపల్లి ఆగస్టు 28 వార్త సాక్షం**

నేత్రదానం చేసి ప్రాణదాతలు కావాలని కంటి వైద్యులు షేక్షాషా వలి తెలిపారు. శుక్రవారము మండలంలోని దుద్యాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదాన పై అవగాహన వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానం చేసి ప్రాణదాతలు కావాలి అన్నారు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు జరుగుతాయి అన్నారు.నేత్రదానం ద్వారా మరణానంతరం ఇద్దరు అంధులకు చూపు కల్పించే అవకాశం ఇస్తారని వివరించారు. మరణించిన వ్యక్తి నుంచి వీలైనంతత్వరగా, సాధారణంగా ఆరు గంటల్లోపు కార్నియాను సేకరించడం ద్వారా చూపులేని వారికి వెలుగును అందించవచ్చని సూచించారు. నేత్రదానం చేయడం వల్ల దాత కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, నేత్రాలను సేకరించే ప్రక్రియ తక్కువ సమయంలోనే పూర్తవుతుందని చెప్పారు. వయస్సుతో సంబంధం లేకుండా అనేక సందర్భాల్లో నేత్రదానంచేయవచ్చని తెలిపారు. ప్రజలు అపోహలను వీడి నేత్రదానానికి ముందుకు రావాలని వైద్యులు సూచించారు. కంటి చూపు కోల్పోయిన వారికి వెలుగును అందించడం ద్వారా మరణానంతరం కూడా మరొకరి జీవితంలోవెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం పై అవగాహన పెంచుకుని తమ కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా నేత్రదాన ప్రాధాన్యతను తెలియజేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి ఉపాధ్యా యులు పి. ఇద్రుస్ ఆరోగ్యకార్యకర్తలు త్రివేణి, విమలజ్యోతి మరియు ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో సాగునీరు.. తాగునీరు కోసం శిల్పా చక్రపాణి రెడ్డి సమర శంఖారావం

**-500 ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున వైసిపి కార్యక్రమం**
**-భారీ సంఖ్యలో రైతులు కార్యకర్తలు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పిలుపు**
**-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులతో ప్రజలతో ప్రత్యేక సమావేశం**



**ఆత్మకూరు ఆగస్టు 28 వార్త సాక్ష్యం**

పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రైతులతో, వైఎస్ఆర్ సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 10:00 గంటలకు భారీ ర్యాలీ 500 ట్రాక్టర్లతో రైతు సోదరులతో కలిసి వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగుగంగ, కేసీ కెనాల్, సిద్ధాపురం చెరువు ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, పంటల పరిస్థితులపై రైతులతో నేరుగా చర్చించి వారి సమస్యలను తెలుసుకున్నారు.రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, రైతుల హక్కుల కోసం శిల్పా చక్రపాణి రెడ్డి సమర శంఖారావం జయప్రదం చేసే విధంగా రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.రైతుల సాగునీటి హక్కుల కోసం జరిగే ఈ పోరాటంలో రైతు సోదరులు, ప్రజలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు తెలియజేశారు.



## శ్రీశైల దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

-వరలక్ష్మీవ్రతానికి హాజరైనసుమారు 900 మంది భక్తులు
-సామూహిక వరలక్ష్మీవ్రతంలో ప్రత్యేకంగా శివసేవకులకు అవకాశం
-వ్రతంలో పాల్గొన్న 600 మంది శివసేవకులు. మరో 300 మంది ఇతర భక్తులు
-వ్రతములో పాల్గొన్న వారందరికీ చీర, రవికవస్త్రం అందజేత
-వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం, అన్న ప్రసాదాల ఏర్పాట్లు





శ్రీశైలం ఆగస్టు 28 వార్తసాక్ష్యం



శ్రీశైలం పుణ్యక్షేత్రంలో నిత్యం జరిగే ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానంలో శ్రావణ మూడవ శుక్రవారం ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణమండపంలో ఈ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలలో సుమారు 900 మందికిపైగా భక్తులు పాల్గొన్నారు. దేవస్థానంలో స్వచ్ఛందసేవలు చేస్తున్న 600 మంది శివసేవకులు, మరో 300 మంది ఇతర భక్తులు ఈ వ్రతాలను జరిపించుకున్నారు. ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యా లన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికోసం వేరువేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూ ర్తులకు శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించారు అనంతరం వరలక్ష్మీవ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమంత్రకంగా ఆవాహన చేయడం జరిగింది. తరువాత శ్రీసూక్తవిధానంలో వ్రతకల్పపూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం అర్చకస్వాములు వ్రతకథను పఠించివ్రతమహిమావిశేషాలను భక్తులకు తెలియజేశారు. చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది. వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ, చీర, రవికవస్త్రం, పూలు, గాజులు, కంకణాలు, వృక్షప్రసాదంగా తులసి మొక్క, పుస్తక ప్రసాదంగా శ్రీశైలప్రభ మాసపత్రిక, మూడు రకాల ప్రసాదాలు పంపిణీ చేశారు వ్రతానంతరం భక్తులందరికీ ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించబడింది. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు భక్తులందరికీ అన్నప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులందరూ వ్రతక్రియను సౌకర్యవంతంగా వీక్షించేందుకు వీలుగా చంద్రవతి కల్యాణమండపంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డి స్క్రీనును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎం. శ్రీనివాసులు తెలియజేశారు.

## నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీస్సులు



దాచేపల్లి ఆగస్టు 28 వార్త సాక్ష్యం

గురజాల నియోజకవర్గం దాచేపల్లి టౌన్ నారాయణపురంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఐనాల శ్రీరాములు, శ్రీమతి సునీత దంపతుల నివాసానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విచ్చేశారు. ఇటీవల వివాహం చేసుకున్న వారి కుమారుడు అనంత్ శివకుమార్, ధరణి నూతన దంపతులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన- జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పనిలేదు






-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

పాములపాడు ఆగస్టు 28 వార్త సాక్ష్యం

ప్రజా సమస్యలను ప్రజల వద్దకే వెళ్లి పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన "వన్ మంత్ -- ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య,జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్, జిల్లా,మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి దిశానిర్దేశం మేరకు ప్రతి నియోజకవర్గంలో నాలుగు నుంచి ఐదు వారాల పాటు మండల లేదా నియోజకవర్గ హెడ్క్వార్టర్లలో వినతులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆళ్లగడ్డ, శ్రీశైలం నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, మూడవ నియోజకవర్గంగా నందికొట్కూరులో పాములపాడు, కొత్తపల్లి మండలాలను ఒక యూనిట్గా తీసుకుని వినతులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు 15 రోజుల సమయం కేటాయించామని, సంబంధిత అధికారులు నేరుగా అర్జీదారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపుతారని స్పష్టం చేశారు.కొత్త పింఛన్ల కోసం ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే అర్హులైన వారికి మంజూరు చేస్తామని, ఇళ్ల స్థలాలు లేని వారు 'హౌసింగ్ ఫర్ ఆల్' పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లే శ్రమ లేకుండా నేరుగా నియోజకవర్గంలోనే అధికారులను కలిసి సమస్యలు చెప్పుకునే గొప్ప అవకాశం ఇదని పేర్కొన్నారు. భూ రీ-సర్వే సమస్యలు,డాటెడ్ లాండ్స్,



అసైన్డ్ భూముల పరిష్కారంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని వేగవంతం చేస్తున్నామన్నారు. అలాగే ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, రూ.250 కోట్లతో గుమ్మడాపురం తాగునీటి పథకం పునరుద్ధరణకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఎన్ హెచ్-340 సి జాతీయ రహదారి భూనిర్వాసితుల నష్టపరిహార సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని, ప్రజలందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పాములపాడు ప్రత్యేక గ్రీవెన్సెస్ కు ప్రజల విశేష స్పందన





-ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా

పాములపాడు ఆగస్టు 28 వార్త సాక్ష్యం

పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో "వన్ మంత్ -- వన్ కాన్స్టెన్సీ- ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మరియు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా లు శుక్రవారం నిర్వహించారు. నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు,గిత్త.జయసూర్య ఆధ్వర్యంలో పాములపాడు మరియు కొత్తపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మరియు జిల్లా అధికారులు అర్జీలను స్వీకరించి, ప్రజల సమస్యలను ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ లకు వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య లు మేము గ్రామపంచాయతీలో చేపించిన పనులకు బిల్లులు ఇవ్వాలని గత సంవత్సర కాలం నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్న ఇవ్వడంలేదని, వెంటనే బిల్లులు ఇవ్వాలని కోరుతూ, డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు కృష్ణరావుపేట నుండి మిటకందాల వరకు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద నాసిరకమైన రోడ్డు వేశారని పంచాయతీరాజ్ అధికారులపై చర్యలు తీసుకో వాలని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలి నేషనల్ హైవే ఎన్ హెచ్ 340 సి ఇరువైపులా ఉన్న రైతుల పొలాలకు రాస్తాలు ఏర్పాటు చేయాలని, మాల మహానాడు నాయకుడు కలబండి.బాలస్వామి గత 10 సంవత్సరాల నుండి 2.80 సెంట్ల భూమిని ఆన్లైన్ చేయాలని తిరుగుతున్న చేయడం లేదని, ఇప్పటికైనా త్వరగా చేయాలని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి.షాజహాన్ బేగం కిడ్నీ, గుండె జబ్బుల రోగులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు త్వరగా పెన్షన్లు మంజూరు చేయాలని, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు,



వైఎస్ఆర్సిపి రైతు విభాగం మండల అధ్యక్షుడు అంబయ్య, తదితర రైతులు పాములపాడు మండలాన్ని కరువు మండ లంగా ప్రకటించాలని, మాల మహానాడు రాయల సీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న లింగాల రాస్తా ఆశ్రమం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సిసి రోడ్డు వేయాలని, ఆర్టీసీ బస్సులు పాముల పాడులో స్టేజి ఉన్నా కూడా నిలపకుండా పోతున్న డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం బాషా, నాయకులు రాచపూడి సురేష్ లు రుద్రవరం గ్రామం దగ్గర నేషనల్ హైవే 340సి కి ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయాలని, టిడిపి నాయకుడు మేకల జాన్ బాబు ఇస్కాల భవనాసి వాగుపై వంతెన నిర్మించాలని, మాల మహానాడు నాయకుడు నల్లమల అబ్రహం పాములపాడులో అంబేద్కర్ భవన్ కు బిల్డింగ్ మంజూరు చేయాలని, రెండు మండలాల రైతులు ఎక్కువగా భూ సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త. జయసూర్య, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా లు మాట్లాడుతూ ప్రజలు అందించిన ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డి ఎం హెచ్ ఓ వెంకటరమణ, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ, డీఎస్పీ- ఆర్. రామాంజి నాయక్, ఐసిడిఎస్ సిడిపిఓ మంగవల్లి, సిఐలు ఎం.సురేష్ కుమార్ రెడ్డి, సుబ్రమ ణ్యం, తహాసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎస్ఐలు పి.తిరుపాలు, ఓబులేసు, ఇన్చార్జి ఎంపీడీవో సులోచన, ఎంఈఓ బాలాజీ నాయక్, ఎస్ఓ తిరుపాలు, డిటి పఠాన్ బాబు, విబిజి రాంజీ ఏపీవోలు బి.జయంతి, విమ లమ్మ, ఆర్ఐ డి.ఖాజాబి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, మం డల అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, అర్జీదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళలు




నంద్యాల ఆగస్టు 28 వార్త సాక్ష్యం

రక్షాబంధన్ పండగ వేళ నంద్యాలలో పండగ వాతావరణం సంతరించుకుంది. రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి నంద్యాల మహిళలు, వైఎస్సార్సీపీ మహిళా నేతలు ఘనంగా రాఖీలు కట్టి తమ సోదర భావ్యాన్ని చాటుకున్నారు. శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసానికి మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈ సందర్భంగా శిల్పా రవిరెడ్డికి నంద్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు, అక్కాచెల్లెళ్ళు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమను సోదరుడిలా ఆదరిస్తూ, ఎల్లవేళలా అండగా నిలుస్తున్నందుకు మహిళలు ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. మహిళల ఆత్మీయతకు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. తనకు రాఖీ కట్టిన ప్రతి అక్కాచెల్లెలికి ఆయన రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నంద్యాల ఆడపడుచులందరికీ తాను ఎల్లప్పుడూ ఒక అన్నగా, తమ్ముడిగా అండగా ఉంటానని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.



## ఆత్మకూరు పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో రాఖీ పండుగ సంబరాలు



-మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి రాఖీ కట్టిన మహిళలు



ఆత్మకూరు ఆగస్టు 28 వార్త సాక్ష్యం

రాఖీ పండగ వేడుకల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మహిళలు శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డికి మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ఆత్మీయంగా రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ బంధం.. ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయక త్వానికి, మహిళల పట్ల గౌరవానికి ప్రతీకగా నిలిచిం ది. మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలతో ఉన్న ఈ ఆత్మీయ బంధం మరింత బలపడుతూ.. వైఎస్ఆర్ సీపీ కుటుంబం ఐక్యత, పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళలు దర్గమ్మ, మాజీ వార్డు కౌన్సిలర్ పాణ్యం పార్వతి, రవణమ్మ, మేరమ్మ, షఫీ వున్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌ను సందర్శన






-నందికొట్కూరు ఎమ్మెల్యే నంద్యాల జిల్లా కలెక్టర్

పాములపాడు ఆగస్టు 28 వార్త సాక్ష్యం

పాములపాడు మండల పరిధిలోని శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, కలిసి బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రెగ్యులేటర్ వద్ద నీటి ప్రవాహం, సాగునీటి పరిస్థితులు, రైతులకు అందుతున్న నీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగునీటి విషయ ంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా.. సాగునీటి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు వీరి వెంట ఇరిగేషన్ శాఖ అధికారులు పాములపాడు ఎస్ఐ తిరుపాలు ప్రభుత్వ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 22-ఏ భూములపై డీఎల్ఎస్సీ సమీక్ష

బాపట్ల ఆగస్టు 28 వార్త సాక్ష్యం

22-ఏ కేసులు, 1954కు ముందు ఉన్న నిషేధిత జాబితా భూములకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని న్యూ వీసీ హాల్‌లో డీఎల్ఎస్సీ సమావేశం జరిగింది. సమావేశంలో మొత్తం 13 అంశాలను పరిశీలించగా, 10 అంశాలకు ఆమోదం, మూడు అంశాలకు తిరస్కరణ తెలిపారు. భూముల రికార్డులు, నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించేందుకు సంబంధించిన అంశాలను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో జేసీ భావన, డీఆర్వో లవన్న, ఏడీ సర్వేయర్ శేషగిరి, జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, చీరాల ఆర్డీవో నరసింహారావు, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ సతీష్, తహసీల్దార్లు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి



గుంటూరు ఆగస్టు 28 వార్త సాక్ష్యం

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరు రూరల్ మండలం ఏటుకూరు బైపాస్ రోడ్డులోని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు, పలు అంశాలపై స్పందించారు. ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బలసాని కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఇటీవల పలు ప్రైవేట్ సంస్థలు నిర్వహించిన సర్వేలు వెల్లడించాయని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో వాస్తవాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బషీర్‌బాగ్ అమరవీరులకు ఘన నివాళి



బాపట్ల ఆగస్టు 28 వార్త సాక్ష్యం

బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన సత్తెనపల్లి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిలను స్మరించుకుంటూ శుక్రవారం బాపట్ల పాత బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం బాపట్ల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య మాట్లాడుతూ.. 2000 ఆగస్టు 28న విద్యుత్ చార్జీల పెంపు, విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన బషీర్‌బాగ్ పోరాటంలో ముగ్గురు ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగం చిరస్మరణీయమని అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజలపై భారాలు మోపే విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను కొనసాగిం చాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపడం, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజాధనాన్ని పెట్టుబడిదారులకు అప్పగించే విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ప్రజలకు చౌకగా, నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన ప్రభుత్వాలు విద్యుత్ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే విధానాలను అవలంబించడం సరికాదన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు ఆర్థిక భారం మోపడం, విద్యుత్ రంగ ప్రైవేటీకరణను ప్రోత్సహించడం నిలిపివేయాలని కోరారు. బషీర్‌బాగ్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజలపై భారాలు మోపే ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ నాయకులు కొండయ్య, సీనియర్ నాయకులు కె. నాగేశ్వరరావు, భాస్కరరావు, ఎన్. కోటేశ్వరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుచ్చిరాజు, సీపీఎం పట్టణ నాయకులు కె. శరత్, జి. మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ పై ప్రత్యేక తనిఖీలు

కర్లపాలెం ఆగస్టు 28 వార్త సాక్ష్యం



రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల భద్రతే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కర్లపాలెంలో ఎస్ఐ రవీంద్ర ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు ఎస్ఐ రవీంద్ర హెల్మెట్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. 'శిరోరక్షే ప్రాణరక్ష' అని పేర్కొంటూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర ధ్రువపత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేకపోతే చలానాలు విధిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలతో పాటు జైలుశిక్ష కూడా తప్పదని వాహన దారులను హెచ్చరించారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ రవీంద్ర సూచించారు.

వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# బిజినెస్

## టీసీఎస్ ఉద్యోగులకు షాక్.. బోనస్‌లో భారీ కోత.. ఏఐ పెట్టుబడులే కారణమా?

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లో కొందరు ఉద్యోగులకు ఈసారి క్వార్టర్లీ వేరియబుల్ పే తగ్గినట్లు సమాచారం. ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో మిడ్, సీనియర్ స్థాయి ఉద్యోగులకు సగటున 60–70 శాతం మాత్రమే వేరియబుల్ పే చెల్లించినట్లు మనీకంట్రోల్ నివేదిక పేర్కొంది. గత రెండు త్రైమాసికాల్లో ఇదే ఉద్యోగులకు 80 శాతం వరకు వేరియబుల్ పే అందింది. దీంతో తాజా చెల్లింపుల్లో తగ్గుదల కనిపించింది. అయితే గతంలో దాదాపు రెండేళ్ల పాటు ఈ స్థాయి ఉద్యోగులకు 20–40 శాతం మాత్రమే వేరియబుల్ పే లభించింది. టీసీఎస్ తాజా త్రైమాసికంలో ఆపరేటింగ్ మార్జిన్ 24 శాతంగా నమోదైంది. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే ఇది 130 బేసిస్ పాయింట్లు తగ్గింది. కంపెనీ కొత్త టెక్నాలజీలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సామర్థ్యాలపై పెట్టుబడులు పెడుతోంది. అదే సమయంలో ఉద్యోగుల జీతాల పెంపు కూడా కంపెనీ మార్జిన్లపై ప్రభావం చూపినట్లు నివేదిక పేర్కొంది. టీసీఎస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సమీర్ సెక్సారియా మాట్లాడుతూ.. కేవలం మార్జిన్లను పెంచడంపైనే దృష్టి పెట్టకుండా, భవిష్యత్తు వృద్ధికి ఉపయోగపడే సామర్థ్యాలపై పెట్టుబడులు కొనసాగిస్తామని తెలిపారు.




మరోవైపు ఇన్ఫోసిస్‌లోనూ ఉద్యోగుల వేరియబుల్ పే తగ్గింది. అక్కడ మొదటి త్రైమాసికంలో సగటున 70 శాతం చెల్లించగా, గతేడాది ఇదే కాలంలో 80 శాతం చెల్లించారు. టీసీఎస్ ఉద్యోగుల వేరియబుల్ పేలో ఆఫీస్ అటెండెన్స్ కూడా కీలక పాత్ర పోషిస్తోంది. క్యూ1ఎఫ్‌వై25 నుంచి కంపెనీ వేరియబుల్ పేను ఉద్యోగుల ఆఫీస్ హాజరుతో అనుసంధానించింది. 85 శాతం లేదా అంతకంటే ఎక్కువ హాజరు ఉంటే పూర్తి వేరియబుల్ పేకు అర్హత ఉంటుంది. 75–85 శాతం హాజరు ఉంటే గరిష్ఠంగా 75 శాతం, 60–75 శాతం ఉంటే 50 శాతం వరకు మాత్రమే లభిస్తుంది. 60 శాతం కంటే తక్కువ హాజరు ఉంటే క్వార్టర్లీ వేరియబుల్ పే ఉండదు.

## జియో ఐపీవోకి సెబీ గ్రీన్ సిగ్నల్.. త్వరలో మార్కెట్లోకి!

దేశీయ కార్పొరేట్ రంగం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవోకు మార్గం సుగమమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ డిజిటల్ విభాగమైన జియో ప్లాట్‌ఫామ్స్ పబ్లిక్ ఇష్యూకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ (సెబి) శుక్రవారం (ఆగస్టు 28న) తుది ఆమోదం తెలిపింది. ఈ అనుమతి లభించడంతో నిధుల సమీకరణ ప్రక్రియను ప్రారంభించేందుకు కంపెనీకి లైన్ క్లియర్ అయింది. ఈ ఐపీవో ద్వారా సుమారు 4 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 37,700 కోట్లు) సమీకరించాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యం నెరవేరితే, ఇటీవలే వచ్చిన హ్యుందాయ్ మోటార్ ఐపీవో (రూ. 27,000 కోట్లు)ను అధిగమించి, భారత స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా ఇది రికార్డు సృష్టిస్తుంది. ఈ ఐపీవో కోసం జియో ప్లాట్‌ఫామ్స్ జూన్ నెలలోనే సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించింది. ఈ పబ్లిక్ ఇష్యూలో భాగంగా కంపెనీ సుమారు 27 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. దీనివల్ల కంపెనీ మొత్తం ఈక్విటీలో 2.9 శాతం వాటా విక్రయానికి రానుంది. గత కొన్నేళ్లుగా మదుపర్లు, మార్కెట్ విశ్లేషకులు జియో ఐపీవో కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 2020లోనే జియో ప్లాట్‌ఫామ్స్‌లో మెటా (ఫేస్‌బుక్) రూ.43,574 కోట్లు, గూగుల్ రూ.33,737 కోట్ల మేర పెట్టుబడులు పెట్టాయి. వీటితో పాటు మరికొన్ని అంతర్జాతీయ సంస్థల నుంచి కూడా కంపెనీ భారీగా నిధులను సమీకరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో, జియో ఐపీవో భారత మార్కెట్‌లో ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## జీఎస్టీ 2.0: తెలంగాణ కుటుంబాలకు ఊరట.. తగ్గనున్న పన్ను భారం!




ప్రతిపాదిత జీఎస్టీ 2.0 విధానం అమల్లోకి వస్తే తెలంగాణలోని కుటుంబాలపై పన్ను భారం తగ్గే అవకాశం ఉందని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సీఈఎస్ఎస్) తన అధ్యయనంలో వెల్లడించింది. అయితే, ఈ విధానం ప్రజల వద్ద అదనపు నగదును మిగిల్చే కంటే, పెరుగుతున్న ద్రవ్యోల్బణం నుంచి వారికి పాక్షిక రక్షణ కల్పించేందుకే ఎక్కువగా దోహదపడుతుందని నివేదిక స్పష్టం చేసింది. సెస్ అంచనాల ప్రకారం, జీఎస్టీ 2.0 అమలైతే తెలంగాణ కుటుంబాలపై ప్రస్తుతం 5.4 శాతం నుంచి 10.4 శాతంగా ఉన్న పన్ను భారం, 3.9 శాతం నుంచి 7.1 శాతానికి తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆహార పదార్థాలపై పన్ను భారం గణనీయంగా తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. ఆహారం వస్తువులపై ప్రస్తుతం 2.2 శాతం నుంచి 7.4 శాతం వరకు ఉన్న పన్ను, కొత్త విధానంలో 0.9 శాతం నుంచి 3.4 శాతానికి పడిపోవచ్చని వివరించింది. అదేవిధంగా, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలపై పన్ను సుమారు 13 శాతం నుంచి 4–5 శాతానికి దిగివస్తుందని నివేదిక అంచనా వేసింది. ఇప్పటికే ఆహార ధరలు సుమారు 17 శాతం మేర పెరిగిన నేపథ్యంలో, ఈ పన్ను తగ్గింపు సామాన్యులకు ఊరటనిచ్చే కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఈ కొత్త విధానం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని అధ్యయనం వివరించింది. గ్రామీణ ప్రాంతాల్లోని అత్యల్ప ఆదాయ వర్గాలపై పన్ను భారం 10.4 శాతం నుంచి 7.2 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 9.5 శాతం నుంచి 6.3 శాతానికి తగ్గుతుందని పేర్కొంది. మహిళలు నేతృత్వం వహించే కుటుంబాలపై కూడా పన్ను భారం తగ్గే అవకాశం ఉందని నివేదిక వెల్లడించింది.

## సోనల్ దినుష అద్భుతం.. ప్రత్యేకంగా అభినందించిన గౌతమ్ గంభీర్

భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, ప్రత్యర్థి జట్టులోని ఓ యువ ఆటగాడిపై ప్రశంసల వర్షం కురిపించాడు. శ్రీలంక యువ సంచలనం సోనల్ దినుష అసాధారణ పోరాటపటిమను ప్రత్యేకంగా అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. భారత్‌తో రెండో టెస్టును ఒంటిచేత్తో డ్రాగా ముగించిన అతడి ఆటతీరును గంభీర్ మెచ్చుకున్నాడు. ఈ సిరీస్‌ను భారత్ 1–0తో గెలుచుకున్నప్పటికీ, దినుష ప్రదర్శన అందరి దృష్టిని ఆకర్షించింది. శుక్రవారం తన 'ఎక్స్' ఖాతాలో గంభీర్ స్పందిస్తూ.. "టెస్ట్ క్రికెట్‌కు పట్టుదల, ఓపిక, మానసిక దృఢత్వం చాలా అవసరం. మన కుర్రాళ్లు దానిని ప్రదర్శించారు! అయితే, సోనల్ దినుష అసాధారణ ప్రదర్శనకు ప్రత్యేక అభినందనలు!" అని పేర్కొన్నాడు. కొలంబోలోని సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో గురువారం ముగిసిన రెండో టెస్టులో, టీమిండియా విజయం అంచున నిలిచింది. అయితే, లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ సోనల్ దినుష అద్భుతమైన సెంచరీతో లంకను ఆదుకున్నాడు. ఫాలో ఆన్ ఆడుతూ కష్టాల్లో పడిన జట్టును తన అజేయమైన 133 పరుగుల (264 బంతుల్లో) ఇన్నింగ్స్‌తో గట్టెక్కించాడు. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఫలితంగా భారత్ 2–0తో సిరీస్ క్లీన్‌స్వీప్ చేసే అవకాశాన్ని కోల్పోయింది. అంతకుముందు గాలెలో జరిగిన తొలి టెస్టులో భారత్ 165 పరుగుల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే.




**-రికార్డుల మోత మోగించిన దినుష**

ఈ సిరీస్‌లో సోనల్ దినుష అద్భుత ఫామ్‌తో చెలరేగాడు. మొత్తం నాలుగు ఇన్నింగ్స్‌లలో ఏకంగా 420 పరుగులు సాధించాడు. ఇందులో 3 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ (84) ఉన్నాయి. ఈ క్రమంలో పలు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆరో స్థానం లేదా అంతకంటే దిగువన బ్యాటింగ్‌కు వచ్చి ఒకే టెస్టులో రెండు సెంచరీలు చేసిన నాలుగో శ్రీలంక ఆటగాడిగా నిలిచాడు. అలాగే, ఒకే టెస్టులోని రెండు ఇన్నింగ్స్‌లలోనూ శతకాలు బాదిన ఎనిమిదో శ్రీలంక క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మూడు సెంచరీలు నమోదు చేసిన మూడో లంక బ్యాటర్‌గా అరవింద డిసిల్వా, కుమార సంగక్కర సరసన చేరాడు.

## టెస్టుల్లో నా సత్తా ఏంటో చూపించా: పడిక్కల్ హ్యాపీ

టెస్టు క్రికెట్‌లో తాను పెద్ద స్కోర్లు చేయగలనని నిరూపించుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని భారత బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ అన్నాడు. శ్రీలంకతో 1–0తో సిరీస్ గెలవడంలో తన ప్రదర్శన పట్ల సంతోషం వ్యక్తం చేశాడు. దేశవాళీ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఏళ్లుగా సాధించిన నిలకడే టెస్టుల్లోనూ రాణించేందుకు ఉపయోగపడిందని చెప్పాడు. సాయి సుదర్శన్ గాయపడటంతో మూడో స్థానంలో బ్యాటింగ్ చేసిన పడిక్కల్ రెండు టెస్టుల్లో 328 పరుగులు చేశాడు. 109.33 సగటుతో రెండు సెంచరీలు సాధించాడు. ఈ సిరీస్‌లో తనకు అవకాశం వస్తుందని తెలిసినప్పటి నుంచే దాని కోసం ఎదురుచూశానని తెలిపాడు. తన సత్తా ఏంటో చూపించేందుకు ఇదే సరైన అవకాశమని భావించానని చెప్పాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో పెద్ద స్కోర్లు చేసినట్లే టెస్టుల్లోనూ చేయగలిగానని ఆనందం వ్యక్తం చేశాడు. ఈ సిరీస్ ఇచ్చిన నమ్మకంతో కెరీర్‌లో ముందుకు సాగుతానని అన్నాడు. శ్రీలంకలో వేడి, ఉక్కపోత పరిస్థితులు జట్టుకు సవాలుగా నిలిచాయని పడిక్కల్ చెప్పాడు. పరిస్థితులు అంత సులభంగా లేకపోయినా మొత్తం జట్టు వంద శాతం కష్టపడిందని ప్రశంసించాడు. అందరూ ఒకే లక్ష్యంతో ఆడటం మంచి సంకేతమని పేర్కొన్నాడు. శ్రీలంక స్పిన్నర్లను ఎదుర్కోవడంపై సిరీస్‌కు ముందే ప్రత్యేకంగా సిద్ధమయ్యానని పడిక్కల్ వెల్లడించాడు. అక్కడ స్పిన్‌ను ఎదుర్కోవడం పెద్ద సవాలుగా ఉంటుందని ముందే తెలుసని చెప్పాడు. అందుకు తగ్గట్టుగా సాధన చేయడం వల్ల మంచి ఫలితం వచ్చిందని తెలిపాడు. ఇకపైనా స్పిన్‌ను ఎదుర్కొనే విషయంలో మరింత మెరుగవుతానని అన్నాడు.



రెండో టెస్టులో శ్రీలంక బ్యాటర్లు అద్భుతం గా పోరాడారని పడిక్కల్ ప్రశంసించాడు. సోనల్, కేశర బ్యాటింగ్ అసాధారణంగా ఉందన్నా డు. భారత బౌలర్లు తమ శక్తిమేరకు ప్రయత్నించారని చెప్పాడు. అయితే శ్రీలంక ఆటగాళ్లు మంచి క్రికెట్ ఆడి డ్రా చేసుకున్నారని పేర్కొన్నాడు.

# స్పోర్ట్స్

## కుర్రాళ్ల జోరుకు గిల్ ఫుల్ ఖుషీ.. భారత్‌కు కొత్త బలం!




శ్రీలంకపై టెస్టు సిరీస్ గెలిచిన తర్వాత భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సంతోషం వ్యక్తం చేశాడు. రెండు టెస్టుల సిరీస్‌లో 1–0తో విజయం సాధించడం ఆనందంగా ఉందన్నాడు. రెండో టెస్టు డ్రాగా ముగిసినా, ఈ పర్యటనలో జట్టుకు ఎన్నో మంచి అంశాలు కనిపించాయని తెలిపాడు. ముఖ్యంగా యువ ఆటగాళ్లు దేవ్‌దత్ పడిక్కల్, మానవ్ సుతార్ రాణించడం తనను ఆకట్టుకుందని చెప్పాడు. సాయి సుదర్శన్ స్థానంలో మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన పడిక్కల్ సిరీస్‌లో అదరగొట్టాడు. రెండు సెంచరీలతో 328 పరుగులు చేశాడు. క్రీజులో నిలదొక్కుకున్న తర్వాత పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడాలని బ్యాటర్లకు చెబుతుంటామని గిల్ అన్నాడు. పడిక్కల్ అదే చేసి చూపించాడని ప్రశంసించాడు. అతడి ఆట జట్టుకు మంచి సంకేతమని తెలిపాడు. ఎడమచేతి స్పిన్ ఆల్‌రౌండర్ మానవ్ సుతార్‌పైనా గిల్ ప్రశంసలు కురిపించాడు. సిరీస్‌లో 16 వికెట్లు తీసిన సుతార్ గాలే టెస్టులో పది వికెట్లతో భారత్ 165 పరుగుల విజయానికి కీలకంగా నిలిచాడు. అతడు భవిష్యత్తులో భారత స్పిన్ దాడికి చాలా కాలం నాయకత్వం వహించే ఆటగాడిగా ఎదుగుతాడని గిల్ విశ్వాసం వ్యక్తం చేశాడు. బౌలింగ్‌కు వచ్చిన ప్రతిసారీ వికెట్లు తీసే అవకాశం కల్పిస్తున్నాడని అన్నాడు. రెండో టెస్టు డ్రా కావడం మాత్రం నిరాశ కలిగించిందని గిల్ చెప్పాడు. రెండో రోజు ఆట ముగిసే సరికి గెలుస్తామని భావించామని తెలిపాడు. కానీ చివరి మూడు రోజులు శ్రీలంక అద్భుతంగా పోరాడిందని ప్రశంసిం చాడు. ప్రత్యర్థి ఆట నుంచి కూడా పాఠాలు నేర్చుకోవాలని అన్నాడు. ఈ సిరీస్ నుంచి మంచి అనుభవం దక్కిందని, న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌లో మరింత మెరుగ్గా ఆడతామని గిల్ ధీమా వ్యక్తం చేశాడు.

# ‘టాక్సిక్’ ఫలితంపై నయనతార స్పందన




కన్నడ రాకింగ్ స్టార్ యశ్, నయనతార తదితరులు నటించిన చిత్రం ‘టాక్సిక్’. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మిశ్రమ స్పందనలు అందుకుంటోంది. ఈ సినిమాపై సోషల్ మీడియాలో రకరకాల విమర్శలు వస్తున్న నేపథ్యంలో, తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో నయనతార స్పందించారు. సినిమా ఫలితాల గురించి మాట్లాడుతూ… “పరిశ్రమలో ఉన్న అనుభవం ఒక సినిమాను ఎలా తీస్తారనే దానిపై ప్రాథమిక అవగాహన ఇస్తుంది కానీ, సినిమా అనేది ఎంతో భావోద్వేగభరితమైనది, ఊహించని మలుపులతో కూడుకున్నది. నా కెరీర్‌లో కచ్చితంగా పెద్ద హిట్ అవుతాయని కొండంత ఆశలు పెట్టుకున్న కొన్ని సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. అదే సమయంలో, కొన్ని చిత్రాల ఫలితంపై నాకే సందేహాలు ఉండేవి కానీ, అవి బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో భారీ విజయాలు సాధించి ఆశ్చర్యపరిచాయి” అని తెలిపారు. ఈ ఒడిదొడుకుల నుంచి తాను నేర్చుకున్న ముఖ్యమైన పాఠం గురించి చెబుతూ… “చిత్ర పరిశ్రమలో నా ఇన్నేళ్ల ప్రయాణం ఒక విషయాన్ని నేర్పింది. సినిమా విజయమైనా, అపజయమైనా రెండింటినీ ఒకే విధంగా, వినయంతో స్వీకరించడం నేను నేర్చుకున్నాను” అని స్పష్టం చేశారు.



# నాని ‘ది ప్యారడైజ్’ నుంచి రెండో పాట ‘యేష నాగుల’ వచ్చేస్తోంది!

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం ‘ది ప్యారడైజ్’ నుంచి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి రెండో సింగిల్ ‘యేష నాగుల’ను విడుదల చేసేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. వినూత్నంగా ఈ పాటను అమెరికాలోని డల్లాస్‌లో అనిరుధ్ రవిచందర్ కాన్సర్ట్‌లో ఈ రాత్రి (ఆగస్టు 28) ప్రత్యక్షంగా ప్రదర్శించనున్నారు. ఈ లైవ్ పెర్ఫార్మెన్స్ అనంతరం, ‘యేష నాగుల’ పాటను ఆగస్టు 29న అన్ని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో అధికారికంగా విడుదల చేయనున్నారు. ‘నాటు మాస్’ బీట్‌తో ఈ పాట ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తుందని చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ పాటకు అనిరుధ్ సంగీతం అందించగా, కాసర్ల శ్యామ్ సాహిత్యం సమకూర్చారు. జంగి రెడ్డి, సందీప్ కుమార్ తమ గాత్రంతో పాటకు ప్రాణం పోయగా, సందీప్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. ఈ పాటను నాని, కీర్తి సురేశ్ పై చిత్రీకరించినట్టు తెలుస్తోంది. సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో నాని సరసన హీరోయిన్ గా కయాదు లోహర్ నటిస్తుండగా, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, ఇతర ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో రూపొందుతున్న ‘ది ప్యారడైజ్’ చిత్రాన్ని సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.




## ‘ఎవరూ నిన్ను ఇంతలా అర్థం చేసుకోలేరు’ మహేశ్‌తో బంధంపై మంజుల!

అన్నాచెల్లెళ్ల బంధం చాలా ప్రత్యేకమైనదని టాలీవుడ్ హీరో మహేశ్‌బాబు సోదరి మంజుల ఘట్టమనేని అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా మహేశ్‌బాబుతో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. తోబుట్టువులు మన జీవితంలోని ప్రతి దశను దగ్గర నుంచి చూసిన వ్యక్తులని పేర్కొన్నారు. తోబుట్టువులు చిన్నప్పటి నుంచి మనతో ఉంటారని మంజుల తెలిపారు. మనలోని మంచి, చెడు రెండింటినీ చూసినా మనల్ని అలాగే అంగీకరిస్తారని చెప్పారు. మనల్ని పూర్తిగా అర్థం చేసుకునే వ్యక్తుల్లో తోబుట్టువులు ముందుంటారని అన్నారు. అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల అనుబంధంలో ఎన్నో జ్ఞాపకాలు ఉంటాయని మంజుల పేర్కొన్నారు. ఎన్నేళ్లు గడిచినా ఆ ప్రేమ అలాగే కొనసాగుతుందని చెప్పారు. మహేశ్‌బాబుతో తనకున్న బంధం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతతో ఉన్నానని తెలిపారు. తోబుట్టువులు జీవితంలో లభించే అత్యంత విలువైన కానుకల్లో ఒకరని అభివర్ణించారు. అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల బంధాన్ని ఎవరూ పూర్తిగా అర్థం చేసుకోలేరని మంజుల అన్నారు. తమ మధ్య ఎన్నో ఏళ్ల జ్ఞాపకాలు, అనుబంధం ఉన్నాయని చెప్పారు. ఈ ప్రత్యేక బంధం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నానని పేర్కొన్నారు. అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.మహేశ్‌బాబు ప్రస్తుతం ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న ‘వారణాసి’ చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఆగస్టు 9న మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆయన పాత్ర పేరు రుద్రగా పరిచయం చేశారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.